


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



## మహాలక్ష్మి పథకంతో
# మహిళల్లో సాధికారత



మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళలో చిరునవ్వు
ఆర్టీసీలో ఉచిత ప్రయాణం..
మహిళలకు అసలైన గౌరవం
రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఘనంగా జరిగిన మహాలక్ష్మి సంబరాల్లో పాల్గొన్న మంత్రి



**వరంగల్ ప్రతినిధి, 23 జూలై, తరంగాలు:** మహాలక్ష్మి పథకంతో మహిళలకు సాధికారతచేకూరుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై, నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు.మహాలక్ష్మి తో మహిళా సాధికారతపై విద్యార్థులకు, మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలోగెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, మేయర్, కలెక్టర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు.

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు



ఆన్ అండ్ ఆఫ్' పద్ధతిలో రైతులకు నీళ్లు
ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా రైతుల పంట పొలాలకు నీళ్లు విడుదల
ఎమ్మెల్యేలు శ్రీహరి, నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి, జులై 23,తరంగాలు** :రైతులెవ్వరు అధైర్య పడొద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా సౌత్ కెనాల్ నుంచి పంట పొలాలకు స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం



# ఎంపీ చామలకు జన్మదిన శుభాకాంక్షలు
## తెలియజేసిన చిలువేరు అభి గౌడ్





**జనగామ ప్రతినిధి, జులై 23,తరంగాలు** :భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి చిలువేరు అభి గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఢిల్లీ లోని ఎంపీ అధికారిక నివాసంలో జనగామ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత



(మొదటి తరువాయి) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతున్నదన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 15.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 690 కోట్ల రూపాయలు ఆదా చేసుకోగా, వరంగల్ జిల్లాలో 4.54 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు190 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఈ సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లో అద్దెపై నిర్వహించుటకు మహిళా సంఘాలకు బస్సు తాళాలు మంత్రి అందజేశారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు మహిళా సంఘాలకు ఐదు ఆర్టీసీ బస్సులను అద్దెపై నిర్వహించుటకు త్వరలో అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులను సూచించారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

### నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వావలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్,సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు



(మొదటి తరువాయి) శ్రీహరి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నీళ్లను విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్పర్తి, ఐనవోలు, వర్ధన్నపేట మండలాల పరిధిలోని రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడం కోసం సౌత్ కెనాల్ గేట్లను ఎత్తి కాల్వల ద్వారా నీరు విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రైతులకు రైతు భరోసా, ప్రమాద బీమా, కౌలు రైతులకు 12



వేల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. కొందరు నాయకులు రెండు నుంచి మూడు రోజుల్లో వస్తున్నాయని తెలుసుకొని రాజకీయ పబ్బం కడుక్కోవడం కోసం నీళ్లు రాకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తానని రైతులని మభ్యపెడుతూ పిచ్చిపిచ్చి కూతలు కూస్తున్నాడు రైతులెవ్వరు అధైర్య పడొద్దు. ' ఆన్ అండ్ ఆఫ్' పద్ధతిలో రైతులకు నీళ్లు వస్తాయని వర్షాలు సమృద్ధిగా పడితే నిరంతరం నీళ్లు వస్తూనే వస్తూనే ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ స్కూల్,క్రికెట్ స్టేడియం

# ఏర్పాటు చేయాలి

**స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ను కలిసిన ఎమ్మెల్యేలు కడియం,నాయిని,నాగరాజు**



**వరంగల్ ప్రతినిధి, జులై 23,తరంగాలు** :ఉమ్మడి వరంగల్ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వినతి పత్రం అందజేశారు.అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయష్ రంజన్ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ అండ్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, డైసో అశోక్ కుమార్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యామ్ కుమార్, అథ్లెటిక్స్ సెక్రెటరీ సారంగపాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే

# అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ ప్రతినిధి,23 జులై, తరంగాలు**

ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం వరంగల్ పట్టణంలోని దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించిహాజరు పట్టికలు, రిజిష్టర్లు, తరగతి గదులను పరిశీలించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతోందన్నారు. ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్యాబోధన చేయాల న్నారు.ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా బోధన పట్ల విద్యార్థులకు నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థుల నమోదు హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాల ను పరిశుభ్రంగా ఉండాలని, వర్షాకాలంలో నీటి నిలువలు ఉండకుండా చూడాలని, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు లేకుండా చూడాలని, పాఠశాల ఆవరణలో ఎలక్ట్రిసిటీ స్విచ్ బోర్డు మరమత్తులు చేయించాలి.వర్షాకాలంలో పాటించవలసిన జాగ్రత్తల తప్పనిసరిగా పాటించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తహసిల్దార్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# రైతుల పంట పొలాలకు నీరు అందించిన
# ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కు కృతజ్ఞతలు

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ,56వ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, జులై 23,తరంగాలు :** వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్పర్తి, అయినవోలు, వర్ధన్నపేట మండలాల రైతుల పంట పొలాలకు ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా నీళ్లు అందించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కు నియోజకవర్గ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ 56 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. రైతన్న .... నీకు తోడుగా



నేనున్నా" అని రైతులు అధైర్యపడవద్దని నియోజకవర్గ రైతులకు మనోధైర్యాన్ని అందించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కు రైతులు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ రైతన్నల కుటుంబాలకు పెద్ద కొడుకుగా నిలిచి వారి కష్టాల్లో పాలు పంచుకుంటున్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కు నియోజకవర్గ రైతులు స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా ఉండాలని 56వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వెంకట రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ బిల్లులుడీఏలను వెంటనే విడుదల చేయాలి



**జఫర్గడ్ ప్రతినిధి, జులై 23,(తరంగాలు):** మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తిమ్మంపేట ఉప్పుగల్లు కునూరు జఫర్గడ్ పాఠశాలలో పి ఆర్ టి యు టి యస్ సభ్యత్వం 2025 26 సంవత్సరం గాను ఉపాధ్యాయుల నుండి పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర సభ్యత్వమును తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో జేఏసీ ఒప్పంద ప్రకారం ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల పిఆర్టియు అధ్యక్షులు సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి రామారావు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మిరియాల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందూరు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సోమయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు తౌటం వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షురాలు త్రివేణి,మహిళా కార్యదర్శి శోభారాణి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శివరాణి,తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**వరంగల్లులో అంబరాన్నంటిన మహాలక్ష్మి సంబరాలు**

**సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట**

**అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండ సురేఖ.**



**వరంగల్ ప్రతినిధి,జులై 23, తరంగాలు:** ఎన్నికల హామీలను నెరవేర్చుటలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల పథకంలో భాగంగా అమలు చేసిన మహాలక్ష్మి పథకం విజయవంతంగా ఏడాది కాలాన్ని పూర్తిచేసుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా రాష్ట్ర ప్రజలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకున్నారని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి (ఉచిత బస్సు ప్రయాణం) సంబరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, వరంగల్ డిఆర్డిఓ కౌసల్యాదేవి లతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మితో మహిళా సాధికారత పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఏకైక సంకల్పంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమ అభివృద్ధి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉచిత ప్రయాణం చేసి ఎన్నో రకాల ప్రయోజనాలు పొందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వలన ఈరోజు జిల్లా నుంచి ఇద్దరు మహిళా మంత్రులను ప్రాతినిధ్యం వహిస్తున్నామని, అంతేకాకుండా జిల్లా పరిపాలన సౌలభ్యం కోసం మహిళా అధికారులను నియమించి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లు అనిల్,వరలక్ష్మి, ఏపీఎంలు వీర్ల వేణు, గీతా, రాణి,సుధాకర్, కృష్ణమూర్తి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గోలి కొమురయ్య, సురేష్, కృష్ణమూర్తి, రమాదేవి, సుధాకర్, జిల్లాలోని వర్ధన్నపేట,పర్వతగిరి, సంగెం, గీసుకొండ, ఖిలా వరంగల్, మండలాల సమైక్య అధ్యక్షులు, వివోఏలు, ఆర్పీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు...**

**44వ డివిజన్ పరిధిలోని యాకలక్ష్మి, లక్ష్మి, శ్రీలత లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు**



**హన్మకొండ ప్రతినిధి, జులై 23,తరంగాలు:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.బుధవారంహన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని అల్లీ తిమ్మాపూర్ ప్రాంతానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గరిగే యాకలక్ష్మి, గడ్డం లక్ష్మి, కొండోజు శ్రీలత లకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూఅన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కైత రాజు, మాజీ సర్పంచ్ సింగారపు మొగిలి, యూత్ నాయకులు సింగారపు అచ్యుత్, సురేష్ రాజు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.